"... పేగు సింపుకోని వుట్టిన పిల్లని పెంచీ పెద్ద జేసీ మనసేతల్ల ఎడతన్నరు. అది పెల్లయిన మర్నాటికానించి వల్లకాటి కెల్లీవరుకు మా కుటుమాం కోసం కష్టపడతాది. ఆ కన్నోరి రునం మనం ఏటిచ్చి తీర్సగలం...?" అన్నవాడు మన కుహనా ప్రమాణాల ప్రకారం అనాగరికుడు. మనం మనంగా కట్టుకున్న అడ్డు తెరల్ని తొలగించుకోగలిగే నమాజం నిండా నంసారం వెన్నెల పండిపోదూ?

# నాగరికుడు

## పి.వి.నరసింహారావు

వైశాఖ మానం.

ఎండలు మండి పోతున్నాయి.

సాయం కాలం అయిదు గంటలైనా ఎండ తీవ్రంగానే ఉంది.

ముఖం కడుక్కుని పెరట్లో వేవ చెట్టు కింద వాలు కుర్చీలో కూర్చున్న నంజీవరావు చేతికి కాఫీ గ్లాను అందిస్తూ. "పాలకొండ నంబంధం విషయం ఏమాలో చించారు?" అని అడిగింది నుభద్రమ్మ.

క్షణం సేపు ఆవిడ ముఖంలోకి చూసి "ఆలోచించే దేముంది? ఉత్తరం రాయటం మానేస్తే వాళ్ళే అర్థం చేనుకుంటారు" అన్నాడు నంజీవరావు.

"అబ్బాయి చిన్న బుచ్చుకుంటున్నాడు. ఆ అమ్మాయిని చూసి వచ్చిన దగ్గర నుంచి ఒకటే ఇదై పోతున్నాడు. వాడి మనను నొప్పించటం......"

"రైటేనే వెర్రిదానా! వదిహేను వేలకు మించి ఇవ్వలే మంటున్నారు వాళ్ళు. మన బరువులు, బాధ్యతలు ఎవరు మోస్తారను కొంటున్నావు? నేనా రిటైరై పెన్షను వుచ్చు కొంటున్నాను. మొన్ననే కదా వాడి ఉద్యోగం కోసం పాతిక వేలు ముట్ట జెప్పాల్సి వచ్చింది! పెళ్ళి కావలసిన పిల్ల. రేపో, మాపో దానికీ నాలు గక్షింతలు వేయాలంటే యాభై వేలయినా ఇవ్వ కుంటే నరైన నంబంధం దొరుకుతుందంటావా?" ఉవన్యానం మొద లెట్టాడు నంజీవరావు.

భారంగా నిట్టూర్చింది నుభద్రమ్మ.

ఆవిడ మననులోని బాధ గ్రహించి అనునయంగా అన్నాడు నంజీవరావు "కట్నం లేకుండా మన మ్మాయిని చేనుకో టానికి ఏ బుద్ధి మంతుడైనా ముందుకొస్తే, నేనూ త్యాగం చేయగలను. మంచీ, మానవత్వం నాకు మాత్రం అక్కరలేదూ?

"ఇక పోతే అబ్బాయి నంగతం టావా, ఈ కాలవు కుర్రాళ్ళ తీరే అంత. కాస్త నదరుగా ఏ అమ్మాయి కనవడ్డా మనను వడి పోతుంటారు. ఆ వయన లాంటిది."

"............"

"ఉదయం అవ్పల్నాయుడు మాస్టారు బజార్లో కనవడి ఉద్దానం నంబంధం విషయం చెప్పాడు. వదెకరాల కొబ్బరితోట. ఒక్కతే ఆడ పిల్ల. అంతగా చదువుకోక పోయినా అమ్మాయి బాగానే ఉంటుందంట. ఆలోచించి చెప్తా నన్నాను" చుట్ట వెలిగించి, నుభద్రమ్మ ముఖంలోకి చూశాడు నంజీవరావు.

ఏ భావమూ వ్యక్తం కానీయ కుండా కాఫీ గ్లానందుకుని నిశ్శబ్దంగా లోనికి వెళ్ళి పోయిందావిడ. ఆలోచిస్తూ అలాగే కూర్చుండి పోయాడు నంజీవరావు.

"దండాలు బావ్" నవర అవ్పన్న.

"ఏమిరోయ్ అప్పిగా! ఏమిటి లాగ దిగబడ్డావు? అదీ నంజె పొద్దు వేళ" ఆశ్చర్యంగా అడిగాడు నంజీవరావు. అందులోనే వలకరింవు.

"శాన్నాళ్ళయింది, తమర్ని అమ్మగార్ని ఓ పాలి నూసెల్లి పోదామని...." వేవ చెట్టు మొదల్ని ఆనుకుని కూర్చుంటూ అన్నాడు అవ్పన్న.

తైల నంస్కారం లేక అట్టలు కట్టిన జుత్తుని వెనక్కి ముడి వేశాడు. మొలచుట్టూ ఓ చిరుగుల గావంచా. ఇదీ అవ్పన్న అవతారం.

"చాల్లేరా లౌక్యం. మళ్ళీ పైసా వరకా ఏమన్నా కావాల్నా ఏమిటి? ఊరకనే రావు కదా!"

"మా బాగా పోలిసినావు బావ్. నల్లకొచ్చి ముంత దాయడ మేల గని, అది గందికే ఒచ్చినాను బావ్."

"ఊఁ.... చెప్పు".

"పిల్లడికి మనువు తిర మయింది. అయిదొంద ల్రూపాయలు ఇప్పించినా వంతె, మళ్ళీ ఎగల్లకి సింతవండు, కందులు ఇచ్చుకుంతాను."

నంజీవరావు నవర గూడెల్లో టీచర్గా చేస్తున్న రోజుల్నించి అవ్పన్నతో అనుబంధం బలీయంగా పెన వేనుకు పోయింది. అడపా దడపా అవనరమైనవ్పుడల్లా అవ్పన్న నంజీవరావు దగ్గర వందా, యాభై చే బదుళ్ళు తీనుకెళ్ళేవాడు. తిరిగి వస్తు రూపేణా – కట్టెలు, చింతవండు, వనువు కొమ్ములు, కందులు బదులుగా ముట్ట చెబుతుండేవాడు. ఆ ఆనవాయితీ నంజీవరావు రిటైరై పోయినా కూడా నేటికీ అలా సాగుతూనే ఉంది.

"అది నరే... అయిదు వందలతో ఏం పెళ్ళి అవుతుందిరా. అనలే ధరలు మండిపోతున్న రోజులు!"

"మాకు పెళ్ళి కరును కేటుంతాయి బావ్? పుట్టిడు కల్లు, పొట్టేలు పోతు ఉంటే సెల్లు, బంగార మెట్టాలా? బనతి బోజీ లెట్టారా? కొండోల్ల కులాశారం పెకారం మూడొందల వదార్లు ఈర పోలుకి ముట్ట జెప్పిసి, కోడల్ని లాక్కొత్తాము."

"కొడుకు పెళ్ళి అంటున్నావు, కట్నాలు, కానుకలు గట్రా ఏమన్నా నువ్వు కోరుకోవాలి గానీ, తిరిగి ఇవ్వట మేమిటిరా? ఇదెక్కడి ఆచారం?" నిరననగా అన్నాడు నంజీవరావు.

"అలాగంత వేటి బావ్? పేగు సింపుకోని పుట్టిన పిల్లని పెంచీ పెద్ద జేసీ మన సేతల్ల ఎడతన్నరు. అది పెల్లయిన మర్నాటి కానించి మల్ల కాటికెల్లీ వరుకు మా కుటుమాం కోసం కష్టపడతాది. క న్నోరి రునం మనం ఏటిచ్చి తీర్సగలం. సెప్పండి బావ్!" అవ్పన్న మాటల్తో పాటు అతని మనను లోపలి తడి కూడా బయటకు దొర్లింది.

"ఇంతకీ కోడలెలా ఉంటుందిరా అప్పన్నా?"

"సెప్పకేమి? శాకత్తి లా గుంటాది. పొరుగూరే. తెలిసిన పిల్ల. అడివి కెల్తాది. నంత కెల్తాది. నమసార మెత్తుతాది. అది గందుకే ఆడు మనును వడ్డాడు. నానెందుక్కా దనాల? ఆలు నుబ్బరం గుండి కాపరం సేనుకుంతే నా కంతే శాన".

నుభద్రమ్మ కాఫీ గ్లా నందించింది అవ్పన్నకు.

నంజీవరావు విషయమంత ఆవిడకు చెప్పాడు.


"పోనీ లెండి. శుభ కార్యం అంటున్నాడు. ఇచ్చి వంపించండి" సిఫారను చేసిందావిడ.

"అదేదో నీ చేత్తోనే ఇవ్వు. ముత్తయిదువవి కదా!" చిరు నవ్వుతో చమత్కరించాడు నంజీవరావు.

అవ్పన్న ఇద్దర్నీ ఆరాధనగా చూస్తూ కాఫీ తాగటం పూర్తి చేశాడు. నుభద్రమ్మ వారిస్తున్నా వినకుండా గ్లాను కడిగి, పెరటి గుమ్మం దగ్గర బోర్లించి, మళ్ళీ వేవ చెట్టు మొదట్లో కూల బడ్డాడు.

నుభద్రమ్మ అయిదు వందరూపాయల నోట్లు తెచ్చి, అవ్పన్న చేతుల్లో ఉంచింది. వాటి నలాగే కళ్ళ కద్దుకుని చెంగున ముడి వేసి, మొల్లో దోపుకున్నాడు అవ్పన్న.

నంజీవరావు ప్లాస్టిక్ కవర్లోంచి వుగాకు కట్టతీసి చుట్ట చుట్టు కొంటుంటే "ఒహ రెక్క ఇటీసిరి బావ్. నోట్లేను కుంతాను" వినయంగా అడిగాడు అవ్పన్న.




"ఇదేం అలవాటురా భడవా! చుట్ట కాల్చడమే ఆరోగ్యానికి మంచిది కాదంటే, వుగాకు నమలటం ఇంకా ప్రమాదం. కాన్సర్ వచ్చేస్తుందని రేడియోలు, టీ.వీ.లు అలా ఘోష పెడ్తున్నాయి. వింటం లేదూ?" అప్యాయంగా మందలిస్తూనే ఓ రెక్క అప్పన్న చేతుల్లో వేశాడు నంజీవరావు.

"నదూకున్నా లంత ఇంటి మాట్లే సెప్పు తా రు బావ్. కట్నాలు, లంచాలు వుచ్చుకోడం తప్పని తెల్దా పెజలకి? అయినా ఇవ్వక తప్పు తున్నాది? వుచ్చుకోక మానేస్తన్నారు? యిదీ అలటిదే.

"సెప్పిన మంచల్లా సెయ్యి డానికి అలివైతే ఈ పె వంచకం మీద ఇన్ని రోగా లుంత యి? ఇన్ని గోరాలు జరగ తా యి?" చనువుగా వాదించాడు అప్పన్న.

"........."

"సీకటి వడతంది. మరినా నెల్తాను బావ్" చేతులు జోడించి, సెలవు తీసుకున్నాడు అప్పన్న.

నంజీవరావుకు ఎక్కడో చురుక్కు మంది. కాసేపు విల విల్లాడాడు. అప్పన్న మాటలు వదే వదే అతని మస్తిష్కంలో తొలుస్తుంటే అంతర్ముఖుడై ఆత్మ విమర్శ చేసుకున్నాడు.

అప్పన్న అడవి మనిషి, అనాగరికుడు. నభ్యత, నంస్కారం, మానవత్వం లాంటి పెద్ద మాటలకు అతనికి అర్థం తెలీక పోవచ్చు. కానీ మనిషిని మనిషిగా అర్థం చేసుకునే ఆర్ద్రత, స్వచ్ఛత అతనికి పెట్టని ఆభరణాలు. కొడుకు మనసు వద్ద పిల్లని ఎదురు కట్న మిచ్చి తెచ్చుకొంటున్నాడు. పైగా పిల్ల తల్లి దండ్రుల వట్ల ఎంత నహృదయత, ఆర్ద్రత కనవరిచాడు. మానవ నంబంధాల్ని ఎంత ఉన్నతంగా ఊహించాడు?

మరి తనో? అవరాధ భావనతోనూ! ఆత్మ న్యూనత తోనూ ఆరుద్ర పురుగులా కుంచించుక పోయింది నంజీవరావు అంతరాత్మ.

మహావృక్షంలా మహోన్నతంగా ఎదిగి పోయిన అప్పన్న పాదాల చెంత గరిక మొలకలా మిగిలి పోయాడు తను!

మనను పొరల్లో ఏ మూలో పొటమరించిన విచక్షణ అంతరాత్మను కుదిపి వేస్తూంటే "నుభద్రా! టేబిల్ మీది పోస్టు కార్డు, పెన్ను ఇలా తీసుకురా!" అంటూ కేకేశాడు నంజీవరావు.

ఆశ్చర్య పోతూనే అందించింది ఆవిడ. "ఎవరికట?"

"పాలకొండ వాళ్ళకు."

భర్త ఉత్తరం రాస్తూంటే ఆనక్తిగా చూసింది నుభద్రమ్మ.

"....... మీ నంబంధం మాకు అన్ని విధాలా నచ్చింది. మీ వీలు చూనుకుని తొందర్లోనే ము హూర్తాలు పెట్టించ గలరు.........."

వేప చెట్టు చివరి నుంచి కలకూజితం హృదయాలను ఆహ్లాద పరుస్తూంటే హాయిగా శ్వాన పీల్చు కున్నారు. ఆ దంపతులు.

★